
శనివారం వస్తోందంటే భయం!

మా ఇల్లొక సంతయి పోతుంది.

దానిక్కారణం ఈ మధ్య మేమొక అద్భుతం చేసినట్టుగా, మాకే హోదాలు, దర్పాలు ఉన్నట్టు అభిజాత్యం ప్రదర్శిస్తూ మాకు వేలంబం కావాలనో, లేక డబ్బుంది కదా మురగ బెట్టుకుంటామా అన్న ధీమా అనుకోండి మొత్తానికి ఎలాగయితేనేం మా ఊరికి మొట్ట మొదట టి. వి. ఓనర్ని నేనే అయినందుకు మొనగాడిలా మీసం మెలేసిన మాట నిజం.

మా డాబా మీద త్రివర్ణ పతాకంలా ఏంటిన్నా నిలబెట్టినపుడు నాకంతా ఇంతా ఆనందం కాదు. ఎవరెస్టు శిఖరం అధిరోహించినప్పుడు అతన్ని అంతా కలసి అభినందిస్తూ ఎట్లా చూపులు విసిరారో- మా డాబా మీద ఎక్కి ఏంటిన్నా బిగిస్తూంటే అచ్చం నన్ను అట్లానే చూశారంతా.

వీటన్నిటికీ కారణం మా ఆవిడ భారతి.



పట్నంలో పెరిగి, పట్నంలో చదివిన పిల్ల నా భార్య కావటం నే చేసిన నేరమేమో అనిపిస్తుంది. ప్రతీ దానికీ పట్నంతో ఈసుపెడుతుంది.

అదిగో అట్లాగ ఈసుపెట్టింది కాబట్టే టి. వి. ని కొనేయటం జరిగింది.

"ఏమండీ! తెలుగు కార్యక్రమాలు ప్రారంభించి పది రోజులు దాటి పోయింది. మనం విజయనగరం కూడా వెళ్లవలసిన పని లేకుండా ఎంచక్కా వారానికి బోలెడు సినిమాలు.... రామాయణం కూడా మొదలవుతుందట......" అంటూ ఏకబిగిన ఈ మధ్య కాలమంతా తను చూసిన కార్యక్రమాల జాబితా వల్లించేసింది.

ఆ పోరు పడలేకో, నాకు ఇంట్రస్టు పుట్టో చెప్పలేను కాని మొత్తానికి ఓ శుభ ముహూర్తాన టి. వి. కొని ఇంట్లో పెట్టాను.

"మీరు టి. వి. కొన్నార్ట" అంటూ మా ఊళ్లో వాళ్ళే కాక చుట్టు ప్రక్కల వాళ్ళు సైతం, అక్కడా-ఇక్కడా అనకుండా -కనిపించిన ప్రతీ వారూ అడిగిన ప్రశ్నలకి సమాధానంగా కొన్నానండీ అని చెప్పడానికి నా గొంతు వాచిపోయింది.

ప్రతీ చోట నన్ను క్రొత్త మనిషిలా, వింత మృగంలా చూడ్డం నాకేదో హోదాని కలిగించినట్టుగా మాట్లాడటం వరుస వరుసగా ప్రాప్తించాయి.

కొంతమంది ఆ ప్రశ్నలతోటే వదిలి పెట్టకుండా- ఎన్ని ఛానల్స్ ఉంటాయని, ఎన్ని రిలే కేంద్రాలు ప్రసారం అవుతున్నాయని.... ట్యూన్ చేయడం ఎట్లాగని..... ఏ. సి. ఆర్. కనెక్షన్ ఎలా తగిలిస్తారని రకరకాల ప్రశ్నలు వేయటమే కాకుండా నాచేత ప్రాక్టికల్స్ చేయించి చంపేసి, ఆ వేడికి నా బుర్రమీద వెంట్రుకలు ఊడబీకాలని నడుం కట్టారు.

టి. వి. వచ్చిన దగ్గరనుంచీ ఎప్పుడూ నన్ను మాట మాత్రంగా నయినా పలుకరించని ప్రతి అడ్డగాడిదా నా వెనుక తోకలా తిరగటం మొదలు పెట్టారు. ఇంక మా ఆవిడ సంగతి సరేసరి. ప్రతీ పేరంటానికీ పిల్ల ల పేరుతో టి.వి. చూడ్డానికి రావటం – అక్కడే సెటిలై పోవటాలు ప్రారంభం.

ఇదిలా ఉంచండి. మళ్లా ప్రస్తుతానికి వద్దాం.

ముఖ్యంగా శనివారం వెంకటేశ్వర స్వామి గుడిలో యాత్ర ఎలా ఉంటుందో మా ఇంటికి సైతం రద్దీ తప్పనిసరైంది.

పోనీకదాని టి. వి. కొన్న మొదటివారం ఎవర్నీ పిలవకపోతే ఎవరికి కోపాలు వస్తాయేమోనని భయంతోటో, గౌరవం కొద్దో ఆహ్వానించాం.

అంతే పోలోమని మా వీధి వీధంతా వచ్చి మా ఇంటపడ్డారు. మట్టి మట్టి వదిలారు.

లోపల ముద్దుగా అలంకరించుకున్న గదిలో మాకే పరిమితంగా చూసుకోవాలని ఉంచిన టి. వి. -"బయట పెట్టేయ కూడదూ! అందరికీ కనిపిస్తుంది" అని ఎవరో పారేసిన బోడి సలహాతో మా ముద్దుల టి. వి. స్థానభ్రంశం చెంది వీధినపడింది. పందిరిలో ఆను బయటనైతే గాలాడుతుందని పెట్టాం.

అంతే..... అక్కడే కిక్కీ ఉమ్ములు..... పిల్లల ఉచ్చులు... దొడ్లు, "ఆహాలు" "ఓహోలు" "ఏం రంగులండీ" అని ఒకరు... "ఏం క్లారిటీ" అని మరొకరు.

ఎనౌన్సర్ రాగానే "ఆహా! ఆ చీర ఎంత బాగుందండీ అని ఒకరు పొగిడితే, "అది కోటాశారీ" "లేదు చందేరి శారీ" అని, ఒకరితో ఒకరు వాదించుకోవటాలు....

ఈ వాగ్వివాదంలో కొట్టుకు పోతున్న సినిమా డైలాగులు.... 'వినిపించటం లేదు.... గోల చెయ్యొద్దు' అని హెచ్చరించే నాయకులే ఎక్కువవటంతో నిశ్శబ్ద భంగం అవుతున్న సంఘటనలు.....

సినిమా అంతా అయిపోగానే వచ్చే వారం సినిమా ఏమిటోనన్న ఉత్కంఠ..... ఆసినిమా ఛండాలమయిందయితే దూరదర్శన్ కేంద్రం వారిని తిట్టిపోయటాలు.

ఇహ ఒకటేమిటి... మా పీకల మీదికి ఎన్నో .... ఎన్నెన్నో 'పోనీ ఈ ఒక్కరోజు అంటే ఏదో బాగోదని ఊరుకోగలం! కాని జీవితాంతం ఈ ఈతిబాధ ఎలా భరించాలో అర్థం కాక నా కెన్నడూ లేని తలనొప్పి క్రొత్తగా తయారైంది.

ఎవర్నీ పొమ్మన లేని మెతకతనం ఏర్పడి పోయింది నాలో.

ఒకవైపు టి. వి. కొన్న సందర్భంగా దూర తీరాల నుండి చుట్టాలు వచ్చి -"టి. వి. కొన్నారని తెలిసింది. అందుకే ఓవారం సర్దాగా-" అని ఓనెలకు సరిపడా బట్టలు సర్దుకొని, దిగబడిన (చుట్టాలని) పొమ్మన లేక, ఇంట్లోకి రమ్మనలేక నానా అవస్థలు పడుతున్నా వాట్ని ముఖబింబం మీద ప్రతిబింబించకుండా జాగ్రత్త పడ్డాం!!!

చుట్టాల టి. వి. సరదా మాకు నెల చివరి ఖర్చుతో తీరిపోయేది.

టి. వి. కొన్న మొదట్లో. టి. వి.కో గది ప్రత్యేకించి అలంకరించాలని ఎదురుగా సోఫాలో కూర్చుని తగినంత వెలుతురులో ప్రతీ కార్యక్రమాన్ని తిలకిస్తూ ఆనందించాలని ఉవ్విళ్ళూరాం.... కానీ ఏదీ? అన్నీ నీటి బుడగలే అయ్యాయి.

పోనీ మా ఇబ్బందిని అర్థం చేసుకున్న వారెవరయినా ఉన్నారా అంటే.... ఒక్కరు.... ఒక్కరు లేరే! నా కిష్టం లేక పోయినా ప్రక్కింటి జంగయ్య గారి అబ్బాయి క్షుద్రమూర్తికి క్రికెట్ పిచ్చని మూడు రోజుల పాటు ఆ జులపాల జుత్తు వెధవ కోసం ఇరవై నాలుగ్గంటలూ టి. వి. ఆన్ చేసి ఉంచవలసిందే.

ఆ టైంలో వాడికి టీలు, కాఫీలు కూడా మా ఇంట్లోనే. పళ్ళు రాలగొట్టాలనిపించేది.

వ్యవసాయ దారుల కార్యక్రమం కోసం మా ఊరి రైతాంగం (వ్యవసాయాభివృద్ధి అధికార్లని కలిసే బాధ ఉండదని కాబోలు) వ్యవసాయం సాగులోని మెళకువలు గ్రహించాలని పొలం నుండి ఆ చెమటకంపుతోనే ఏడు గంటలకల్లా సిద్ధం!!

సోమవారం (రెండు వారాల కోసారి) 9-50కి వచ్చే చిత్రమాలలో ఒకే ఒక్క తెలుగు పాట (వస్తుందో, రాదో గ్యారంటీ లేదు) కోసం కుక్కల్లా కాచుకుని మాకు ఏకాంతం లేకుండా చేసేవారు కొందరైతే – శుక్రవారం రాత్రి మధ్యలో తలుపులు బాదటం, గాఢనిద్రలో ఉన్నమేం కొంపలంటుకు పోయినట్టుగా తలుపులు విరిచేస్తున్న శాల్తీలను ఏమిటని ప్రశ్నిస్తే అదేమిటండీ మీకు తెలీదా, శుక్రవారం రాత్రి సినిమా ఇస్తున్నారటగా, అదైనా పెద్దలకే సుమండీ. ఈ రోజు రష్యన్ సిన్మా... పదండి.... వేయండి.... మీకంతగా నిద్రొస్తే టి. వి. ఆన్ చేసి నిద్రరోండి." అని, మాసహనానికి పరీక్షలు

పెట్టిన బడాబాబులు కొందరు

ఇలా ఒకటేమిటి – జాబులు – జవాబులు కి ఉత్తరాలు వ్రాస తమ పేరు వస్తుందో రాదోనని ఎదురు చూసి చికాకుపెట్టే వాళ్ళు, ఉర్దూ కార్యక్రమం సోమవారం వస్తుందని (నయీ మంజిన్ల్) తెలిసి నన్ను సతాయించే ఉర్దూ ముసలాడు బాల రామాయణం కోసం పిల్లలు హిందీ రామాయణం కోసం ముసలి – ముతక

బందుమిత్ర సపరివార సమేతంగా మా ఇంటి మీదికి దండయాత్ర ప్రకటిస్తూ వచ్చినప్పటికీ మేం చచ్చినట్లు మర్యాదగానే పడి ఉన్నాం

కానీ ఇంక సహించలేని స్థితి వచ్చింది

ఆనాడు స్వేచ్ఛ కోల్పోయి తెల్లదొరల ఉక్కు సంకెళ్ళలో బిగిసి పోబట్టే కదా ఎదురుతిరగాల్సి వచ్చింది

ఈనాడూ అంతే ఈ టి వి ని చూసే స్వేచ్ఛ సంపాదించాలనే విప్లవంతో బాగంగా ఆరోజు స్కూల్లో పెద్ద ప్లాన్ ఆలోచిస్తూ ఇంటికి చేరాను

మా ఆవిడ మొహం మొటమొట లాడిస్తూ ఎదురుగా వచ్చింది విషయం ఏమిటని నుదురు కదిలించాను

ఘోరం జరిగిపోయిందండీ! మన టి వి ని అని అర్ధాంతరంగా ఆగిపోయింది

ఆఁ కొంపదీసి బద్దలు కొట్టేశారా! ఏమిటి? అని కంగారుగా లోపలికి పరుగెట్టాను

అది జరిగినా బాగుండెది పీడా పోయె కానీ అది కాదండీ! ప్రక్కింటి క్షుద్రమూర్తి అదేనండి జులపాల వెదవ నన్ను అడక్కుండా లొడక్కుండా టి వి ని ఆన్ చేసి కూర్చున్నాడు కసీసం ఇలా చేసనట్లు నాతో అననైనాలేదు వన్‌డే క్రికెట్ మేచ్ అయిపోతూంగిట అని చిరచిర లాడింది

అమ్మో ఇంక లాభం లేదు

ఆనాడు బ్రిటిష్ వాళ్ళు బారతీయుల అహం మీద ఇలాగే దెబ్బ కొట్టి ఉంటారు ఇక స్వేచ్ఛా పోరాటం తప్పదు


ఏం చేద్దాం? ఇరువురిలో ఒకటే ప్రశ్న

బారతీ! నాకో మంచి అయిడియా? మనం టి వి ని పరోపకారార్ధం కొన్నట్టే అయ్యింది కాని ఒక్క నాడూ మనకు మనంగా ఫ్రీగా చూడ్డం జరగలేదు ఈ జనానికి మన టి వి మిదెంత ప్రేమో కాని చెత్తా – చెదారం అనకుండా ప్రతీ కార్యక్రమానికి తగలడుతున్నారు అందుకే రేపు శనివారం నుండి అందరికో గుడ్‌బై కొట్టేయాలి నిర్మొహమాటంగా ప్రవర్తించాలి అని నా ప్లాన్ చెవిలో ఊదేశాను

తనకూ నచ్చిందంటూ హుర్రే అనలేదు కాని బుర్ర మాత్రం అటూ ఇటూ పదిసార్లయినా ఆడించింది

ఆ సాయంత్రమే కోటిగాడిని పిలిచి మాట్లాడాం

పట్టపగలు చూస్తే జడుసుకుని ఆరువిరేచనాలు చేసుకుని, వారం పదిరోజుల దాకా లేవలేని జ్వరం




పెట్టుకునేటట్టుండే కోటిగాడిక బుర్ర మీసాలు, మొహం నిండా మూర్ఖత్వానికి నిదర్శనాలుగా ఎరిపిటి కాయలు – ఇదీ వాడి రాకాసి రూపం

మీకెందుకు దొరా! మల్ల ఈ ఇరుమైళ్ళ రాకుండా సేస్త అని త్రాగడానిక, తినడానిక కలసి ఇరవై దాకా వసూలు చేసాడు

శనివారం రానే వచ్చింది

ఆవారం ఐదుంపావుకే సినిమా

కోటిగాడు నాలుగూ నలభై అయిదుకే వీడిగుమ్మం అవతల తిష్ట వేశాడు మందుకూడా బిగించి నట్టున్నాడు నేను ముందే స్కూల్ నుంచి వచ్చినా నేనింకా రాలేనట్లు భ్రమించాలని పెరట్లోంచి మెల్లగా ఇల్లు చేరాను

ఎంచక్కా ఇంత కాలానికి మేం ఏకాంతంగా దూరదర్శనం చేసుకుంటున్నందుకు తాదాత్మ్యం పొందాం అయితే ఇలా మొదలైందో లేదో సినిమా, ఒక్కుమ్మడిగా బిలబిలమంటూ గోచీలు పెట్టుకున్న మందకు, మంద మా ముందుకి వచ్చి పీటలు వాల్చేశారు వారి వొంటి నుండి చెప్పలేని దుర్గంధం

నేను, బారతి ఆముదం త్రాగిన మొహాలు పెట్టేశాం



# న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

## అద్దె చీటీ రిజిస్ట్రేషన్ చెయ్యాలి

బుదారామ్ షాపు అద్దెకు తీసుకున్నాడు సంవత్సరానికి ఐదు వేల రూపాయలకు అద్దెకు తీసుకున్నాడు కాని అద్దె సంవత్సరానికి 2500 రూపాయలని కోర్టులో వాదించాడు అద్దె చీటీ 1975 సంవత్సరం మార్చి 25 తేదీన వ్రాసుకున్నారు అద్దె చీటీ ప్రకారం సంవత్సరానికి అద్దె అయిదు వేల రూపాయలు కాని బుదారామ్ 6 మాసాలు ఉంటానన్నాడు గనుక 2500 తిరిగి ఇచ్చి వేశానన్నాడు ఇంటి యజమాని బుదారామ్ అద్దె బాకీ ఉండటం వలన షాపు ఖాళీ చెయ్యించవలెనని రెంట్ కంట్రోలర్ కోర్టులో దావా వేశాడు 1975 అక్టోబర్ నుండి 1976 మార్చి వరకు 2500 అద్దె బాకీ ఉన్నాడు 1976 ఏప్రిల్ నుండి 1977 మార్చి వరకు 5000 రూపాయలు బాకీ ఉన్నాడు 1976 జులైలో బుధారామ్ 2500 రూపాయలు చెల్లించాడు బుధారామ్ అద్దె సంవత్సరానికి 2500 రూపాయలు అనడం సరి కాదని కోర్టు వారు తీర్పు చెప్పారు 1976 జూలైలో బుధారామ్ 2500 రూపాయలు చెల్లించినప్పటికీ 1976 మార్చి నెలకు ఇంకా 2500 బాకీ ఉన్నాడు అంతే కాకుండా మరుసటి సంవత్సరానికి కూడా బాకీ ఉన్నాడని కోర్టువారు తీర్పు చెప్తూ షాపు ఖాళీ చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారు బుధారామ్ సుప్రీమ్‌కోర్టుకు అప్పీలు చేసుకున్నాడు అద్దె చీటీ సంవత్సరానికి వ్రాసుకున్నాడు సంవత్సరం అద్దె 2500 రూపాయలుచెల్లించి వేశాడు గనుక బాకీ వున్న సంవత్సరం అద్దె 2500 రూపాయలు కాబట్టి డిక్రీ చెల్లదని బుదారామ్ వాదన రిజిస్ట్రేషన్ చట్టం (సెక్షన్ 17) మరియు ఆస్తి బదిలీ చట్టం (సెక్షన్ 107) ప్రకారం సంవత్సరానికి రాసుకున్న అద్దె చీటీ రిజిస్ట్రేషన్ కాలేదు గనుక చెల్లదని బుదారామ్ లాయర్ వాదించాడు అయితే సుప్రీమ్ కోర్టువారు అద్దె చీటీ ప్రకారం సంవత్సరానికి వ్రాసుకున్న లీజు పూర్తి అయిపోయినది గనుక బుధారామ్ నెల నెలా అద్దె చెల్లించాలని తీర్పు చెప్పారు హైకోర్టు తీర్పును ఆమోదించారు బుదారామ్ రెండు నెలల అద్దె బాకీ ఉన్నాడు గనుక కోర్టు వారు ఇచ్చిన డిక్రీ సక్రమంగా ఉన్నదని సుప్రీమ్ కోర్టువారు 1987లో తీర్పు చెప్తూ అప్పీలును కొట్టివేశారు □

అదేంటి ఇట్లా జరిగింది కొంపదీసి కోటిగాడు సారాకొట్టుగ్గాని చెక్కేశాడా? రక్షణ బాద్యత మరచి అని బయటకు గబగబ వెళ్లి చూద్దును గదా!ఒక్కొక్కరి దగ్గర రూపాయ చొప్పున వసూలు చేస్తూ లోపలికి వదులుతున్నాడు

నాకు అరికాలి మంట నెత్తికెక్కింది

వాడిని చెడామడా తిట్టాను

బాబూ! మీ ఈదోళ్లందరినీ తిరిగి పంపేసాను గట్టిగా కాపలా కాసినా బాబూ! కానండయ్యా! ఈల్లంతా మా పేటోళ్లు తప్పనేదయ్యా! నేనొద్దన్నా సరే రూపాయి సేతిలో బట్టినారయ్యా! అని వెదవ సంజాయిషీ ఒకటి తగలెట్టాడు నా మొహాన

ఈ పీడ ఎట్లా వదిలించుకోవాలో అర్థం కాక పళ్ళు నూరుకున్నాను వాడికెంత చెప్పినా మందు మహత్తు వలన మాటలు సరిగ్గా ఆడకుండా దిమ్మచెక్కలా వీదిలో బల్ల మీద నుంచి కదల్లేదు

చ చ వెదవ తంటా!

## బొమ్మల పెట్టె

ఇకనేం మర్నాటి నుండీ మరల యదారాజా తదాప్రజా అయిపోయింది పరిస్థితి ప్రత్యక్షనరకం అనుబవించ సాగాను

ఈ మద్యకాలంలో తృప్తిగా నిద్రపోయి ఎన్నాళ్లయ్యిందో?

వెదవ ఎవడండీ! నిన్న మా ఇంటికి టి వి కోసం వస్తే రానీయకుండా అడ్డుతాడా రాస్కెల్ అయినా మిమ్మల్నినాలి సొమ్మొకడిది సోకొకడిది అన్నట్లు వాడి ప్రాధాపత్యం ఏంటి? మద్యన అని కోటిగాడిని నానా మాటలు అదుతుంటే శరాల్లా నాకే తగిలాయవి

మళ్ళా జనవాహిని మామూలే

ఈ గడబిడ చూశాక నేను చాలా మందితో అననే అన్నాను ఏమండీ మీరు టి వి కొనకూడదూ! పోర్టబుల్ అయితే రెండువేలకే వస్తుంది కూడా అయినా ప్రతీవాదు ప్రస్తుతం టి. వి.ని కొనేస్తున్నారు" అని పరోక్షంగా మా ఇంటి మీద వాడి చాలించి ఇకనైనా టి వి లు కొనుక్కొని స్వతంత్రం ప్రసాదించమని ఒత్తిడి చేశాను.

అయినప్పటికీ గాడిదల్లా అర్థంగా బుర్ర ఊపడం తప్ప కొంటామని అనడం లేదు.

పైగా – 'మాస్టారూ! ఈ ఊరికి ధర్మరాజు లాంటి మీరుండగా మాకేల టి వి లు అయినా మీ అంతస్తుకీ, హోదాకీ టి వి. కొన్నా అర్థం ఉందీకాని మాకేం తాహతుందని కొనడానికి . ." అని నా ప్రయత్నం నోరు మూయించారు

మొదట్లో టి వి అంటే ఉండే అబిమానం, ఈ రంది వలన చికాకు, అసహ్యం, బయం, వికారం– ఇలా నానారకాల బావాలు మేళవించాయి నాలో

ఎంత వేగరం టి వి కార్యక్రమాలు ప్రారంభిస్తా రాని వాళ్ళు చూస్తే ఎంత త్వరగా అంతమవు తాయోనని నేను నిరీక్షించ సాగాను అయినా అర్ధ రాత్రి దాకా ప్రోగ్రాంలిచ్చిన అదికారుల్నినాలి

కొంత కాలం గడిచింది

వేసవి సెలవలు పూర్తయిన వెంటనే ప్రభుత్వం డివిజన్ ట్రాన్స్‌పర్ పేరుతో ఉపాధ్యాయులను తలో చోటికి విసిరేసింది. ఆ విసురుకి నేనో గిరిజన ప్రాంతంలో పడ్డాను

అయితే నా అదృష్టం కొద్దీ – అక్కడికి.టి. వి సంకేతాలు అందుతాయని తెలిసి ఉప్పొంగి పోయాను అక్కడయితే ఇక్కడుండే సమస్య లుండవు

టి వి ని స్వేచ్ఛగా – హాయిగా చూసుకోవచ్చు

రిలీఙై బయలు దేరుతుంటే ఊరు ఊరంతా ఎకమై సంతాపం ప్రకటిస్తూ రాగాలు తీశారు తీరా వారి ఏడుపు మేం వెళ్లిపోతున్నందుకు కాదుట– టి వి వెళ్లిపోతున్నందుకుట! బాప్‌రో

బదిలీ అయిన ప్రాంతానికి లారీలో వెళ్లాం

మా రాకని గమనించి చాలా మంది గిరిజనులు మమ్మల్ని చుట్టు ముట్టారు సామానులన్నీ దించాక డ్రైవర్ సీటుకి దగ్గర్లో భద్రంగా పెట్టిన టి వి ని మెల్లగా దించాం

అంతే "బొమ్మల పెట్టె బొమ్మల పెట్టె అని ఉప్పొంగే ఉత్సాహంతో చప్పట్లు – ఈలలు, కేకలు వేయటం మొదలెట్టారు

'రాజారావు మేట్రు గోరు ట్రాన్స్ఫర్, అయి, బొమ్మలపెట్టె ఒట్టుకు ఎల్లిపోతే ఎలాగరా బగమంతుడాని దిగులెట్టుకున్నాం . ఈ బాబు దేముడిలా ఈ బొమ్మల పెట్టె ఒట్టుకొచ్చి పున్నెం కట్టుకున్నారు" అని ఎవరో అనటం మా చెవిన పడింది

భారతీ – నేను కప్పను మింగిన పాముల్లా అలాగే ఉండి పోయాం.

మా కాళ్ల క్రింద బూమి అదురుతున్నట్లుగా అనిపించసాగింది □